# కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం



నిర్మల్‌అర్బన్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిర్మల్ అర్బన్, నవంబర్ 3 : నిర్మల్ నియోజిక వర్గ అభివృద్ధి సీఎం కేసీఆర్, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డితోనే సాధ్యమవుతుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముడుసు సత్యనారాయ ణ పేర్కొన్నారు. శుక్రవారం నిర్మల్‌లోని పలు మైనార్టీ వార్డు, ఇతర వార్డుల్లో బీఆర్ఎస్ ఎమెల్యే అభ్యర్థి ఇంద్రకరణ్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నిర్మల్ నియోజకవర్గాన్ని పదేళ్లలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. వేల కోట్ల నిధులను తీసుకొచ్చి 60 ఏండ్లలో సాధించని అభివృద్ధిని పదేళ్లలో చేసి చూపించారని పేర్కొన్నారు. ఏ గంగాధర్, రామ్, సాయినాథ్, రాం రమేశ్, షేక్ ఇమ్రాన్, మహ్మద్ ఖాసీం, సాజిద్, చావుస్, సయ్యద్ బాబు, షేక్ సాహిత్, ఇమ్రాన్ షేక్ తదితరులున్నారు.

**బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం**

సోన్, నవంబర్ 3 : సోన్ మండల కేంద్రం లోని బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వీ సత్యనారా యణగౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈనెల 3 నుంచి ప్రారంభమయ్యే నామినేషన్లు మొదలు కొని కౌంటింగ్ వరకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సాకారంతో సోన్ మండల కేంద్రం ఏర్పాటు చేసుకొని అన్ని గ్రామా ల్లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లి ఓట్లు అడగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జీవన్‌రెడ్డి, మండల బాధ్యులు మహేశ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, సోన్ బీఆర్ఎస్ మండల కన్వీనర్ మోహినొద్దీన్, నాయ కులు పాల్గొన్నారు.



సోన్ : కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సత్యనారాయణగౌడ్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

నిర్మల్ టౌన్, నవంబర్ 3 : నిర్మల్ జిల్లాలో ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేప థ్యంలో అర్హులైన ప్రతి ఒక్క రూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పేర్కొన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సును నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటుకున్న ప్రాధాన్య తను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని కోరారు. మంచి వారిని ఎన్నుకున్నప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఓటర్లు మద్యం, ఇతర ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛయుతంగా ఓటు వేసేలా యువత వారిని చైతన్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో విజయలక్ష్మి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భీంరావు, నిర్వాహకులు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న అల్లోల మురళీధర్‌రెడ్డి

సారంగాపూర్, నవంబర్ 3 : ఐకేరెడ్డి, దేవీ తండాకు చెందిన వివిధ పార్టీల నాయకులు శుక్రవారం ఉపసర్పంచ్ జాదవ్ శంకర్ ఆధ్వ ర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో రాథోడ్ రాజారాం, జాదవ్ మధూకర్, బాలేవిష్ణు, బాలే తానాజీ, బాలే విఠల్, బాబు రావ్‌తో పాటు 20 మంది కాంగ్రెస్, బీజేపీ కార్య కర్తలు ఆ పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల మురళీధర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఇందులో ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కొత్తపెల్లి మాధవ రావు, ఆడెల్లి ఆలయ కమిటీ చైర్మన్ అయిటి చందు, మండల రైతుబంధు సమితి కో-ఆర్డినే టర్ ఇప్పమధూకర్‌రెడ్డి, నాయకులు దిలీప్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలాభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్

కడెం, నవంబర్ 3 : బీఆర్ఎస్ ఆధ్వర్యంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, రానున్న రోజుల్లో గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం నర్సా పూర్ కాలనీ, నచ్చన్‌ఎల్లాపూర్, పెత్తార్పు, మాసా యిపేట, ఎలగడప, దిల్దార్‌నగర్, పాతమద్దిపడగ, లక్ష్మీసాగర్, చిట్యాల గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు మంగళహారు లతో ఘనంగా స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్ల మధ్య ప్రజలు, కార్యకర్త లు స్వాగతం పలికి పూలమాలలతో సత్కరిం చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీల కు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరడంతో వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాన్సన్‌నాయక్ మాట్లాడారు. గతం లో పాలించిన పాలకుల వలే ఆస్తులు సంపాదిం చడం ముఖ్యం కాదని, ప్రజలకు సేవ చేసేందుకే తాను ఖానాపూర్‌కు వచ్చానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మెలు గూరి రాజేశ్వర్‌గౌడ్, జడ్పీటీసీ పురపాటి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్, రైతు బంధు సమితి మండల అధ్య క్షుడు నల్ల జీవన్‌రెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు రఫీక్ హైమద్, వైస్ ఎంపీపీ కట్టా శ్యాంసుందర్, ఆత్మ కమిటీ చైర్మన్ కానూరి సతీశ్, జిల్లా నాయకులు భూక్యా బాపురావు, సర్పంచ్‌లు బాదేరావు, బొడ్డు గంగన్న, రాముగౌడ్, సత్తమ్మ, విజయ, ఉప సర్పంచ్‌లు మల్లారెడ్డి, సుగుణాకర్, పంజాల రామా గౌడ్, ముడికే మల్లేశ్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, తదితరు లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాన్సన్‌నాయక్

## 6న పోతారం భీమన్న పండుగ



పొన్కల్‌లో ఇంటింటికీ భీమన్న గజాలను ఊరేగిస్తున్న భక్తులు

మామడ, నవంబర్ 3 : పోతారం భీమన్న పండుగను సోమవారం నిర్వహించనున్నట్లు వీడీసీ సభ్యులు తెలిపారు. శుక్రవారం పొన్కల్ గ్రామంలో ఇంటింటికీ భీమన్న గజాలను తీసుకెళ్లగా భక్తులు పూజలు చేశారు. జాతరకు భక్తులు తరలిరావాలని, వారికి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు వీడీసీ సభ్యులు తెలిపారు.

## ఆర్డీవో కార్యాలయం వద్ద పటిష్ట బందోబస్తు

నిర్మల్ అర్బన్, నవంబర్ 3 : నిర్మల్ నియోజక వర్గ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్ర వారం ప్రారంభమైంది. దీంతో ఆర్డీవో కార్యాల యం ముందు ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ గంగారెడ్డి గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. 100 మీటర్ల వరకు బారీ కేడ్‌లను ఏర్పాటు చేశారు. నామినేషన్ వేసే వ్యక్తులు, అతడిని బలపర్చే వారు, ఎన్నికల విధు లు నిర్వహించే అధికారులను తప్ప ఇతరులను పోలీసులు లోనికి అనుమతించడం లేదు. బీఎస్ ఎఫ్ బలగాలను మోహరించారు. బందోబస్తును పట్టణ సీఐ పురుషోత్తం చారి పర్యవేక్షించారు.



ఆర్డీవో కార్యాలయం ఎదుట పోలీసులు, బీఎస్ఎఫ్ బలగాల మోహరింపు

## ఎన్నికల పరిశీలకుడిగా శ్రేయత్



కేఎం శ్రేయత్

నిర్మల్ టౌన్, నవంబర్ 3 : నిర్మల్ జిల్లా ఎన్నికల పరిశీలకుడిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కేఎంశ్రేయత్ నియమితులయ్యారు. శుక్రవారం నిర్మల్ జిల్లాకు ప్రత్యేక పరిశీలకులుగా రావడంతో జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల వ్యయ పరిశీలన, చేయనున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.